www.tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...
10 ANNIVERSARY Celebration
మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 91
పేజీలు : 3
సోమవారం 20.10.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in



దీపావళి శుభాకాంక్షలు
మీకు, మీ కుటుంబ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు
పాఠకులకు, ప్రకటనకర్తలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, నాతోటి జర్నలిస్టులకు మిత్రులకు
దీపావళి సందర్భంగా... నేడు పత్రికకు సెలవు... పునఃదర్శనం మంగళవారం
మరియు శ్రేయోభిలాషులందరికీ దీపావళి శుభాకాంక్షలతో..
టీ-మీడియా కుటుంబం
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS MEDIA
epaper,www.tmedia.net.in YouTube facebook








# లొంగు'బాట'లో మావోయిస్టులు

- అగ్రనేతలు దూరమ్ , నాయకత్వ లేమి
- రాష్ట్రాలు, కేంద్రం వ్యూహాలు

**టి మీడియా. అక్టోబర్ 19,ఢిల్లీ బ్యూరో:** ఎంతోమంది మావోయిస్టులు ప్రస్తుతం లొంగు'బాట'లో ఉన్నారు. గత శుక్రవారం (2025 అక్టోబరు 17న) ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బస్తర్ జిల్లాలో ఒకేసారి 210 మంది మావోయిస్టులు లొంగిపోవడం సంచలనం సృష్టించింది. గత పదేళ్ల పరిణామాలను పరిశీలిస్తే, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, బిహార్, ఒడిశా, తెలంగాణ, ఏపీ, మహారాష్ట్రల్లో మావోయిస్టు ఉద్యమం బాగా బలహీనపడింది. మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య సైతం తగ్గిపోయింది. చాలామంది అగ్రనేతలను మావోయిస్టులు కోల్పోయారు. పెద్దసంఖ్యలో అగ్ర కమాండర్లు, కేంద్ర కమిటీ సభ్యులు సరెండర్ అయ్యారు. ఇంతకీ ఈ లొంగుబాట్ల పర్వానికి ప్రధాన కారణాలు ఏమిటి? దేశంలోని మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య ఎలా తగ్గింది? ఈ ఫలితాల కోసం ఏ రాష్ట్రం ఎలాంటి వ్యూహాన్ని అమలుచేసింది?

## పద్మవ్యూహంలో మావోయిస్టులు

కేంద్ర సర్కారు పకడ్బందీగా రచించిన పద్మవ్యూహం నుంచి బయటపడ లేకే మావోయిస్టుల్లోని చిన్నస్థాయి క్యాడర్ నుంచి అగ్రనేతల దాకా లొంగుబాటు బాట పట్టారు. గత బుధవారం (అక్టోబరు 15న) మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాలరావు సహా 61 మంది మావోయిస్టులు మహారాష్ట్రలోని గడ్చిరోలిలో లొంగిపోవడాన్ని ఈ కోణంలోనే చూడాల్సి ఉంటుంది. వేణుగోపాలరావు తలపై రూ.6 కోట్ల వరకు రివార్డు ఉంది. ఎన్‌కౌంటర్లు కావచ్చు, లొంగుబాట్లు కావచ్చు, కారణం ఏదైనా సరే అగ్రనేతలు దూరం అవుతుండటంతో మావోయిస్టు ఉద్యమానికి దిశానిర్దేశం చేసే నాయకత్వ లేమి ఏర్పడుతోంది. మరోవైపు మావోయిస్టుల ఆర్థిక మూలాలను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చిదిమేశాయి. వారికి సంబంధించిన కోట్లాది రూపాయలను సీజ్ చేశారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద పలువురిపై కేసులు నమోదు చేశారు. మావోయిస్టులకు నిధులు అందించే వారిని జైలులో పెట్టారు.

మావోయిస్టుల ఏరివేత లక్ష్యాన్ని కేంద్ర సర్కారు ఎలా ఛేదించింది? ఈ కథనంలో తెలుసుకుందాం.

### మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య డౌన్

కేంద్రంలోని మోదీ సర్కారు వ్యూహాలు ఫలించాయి. గతపదేళ్లలో మావోయిస్టుల కంచు కోటలన్నీ బద్దలయ్యాయి. ఛత్తీస్‌గఢ్, జార?ండ్, బిహార్, ఒడిశా, తెలంగాణ,ఏపీ, మహారాష్ట్రల్లోని అటవీ ప్రాంతాల్లో మావోయిస్టుల కార్యకలాపాలు, దాడులు తగ్గిపోయాయి. 2017సంవత్సరంవరకు ఈరాష్ట్రాల్లోని మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య 126. 2018 ఏప్రిల్ నాటికి ఈ సంఖ్య 90కి తగ్గిపోయింది. 2021 జులై నాటికి 70 జిల్లాలకు, 2024ఏప్రిల్ నాటికి 38 జిల్లాలకు చేరింది. ఈ ఏడాది(2025) అక్టోబరు 15నకేంద్ర హోంశాఖ కీలక ప్రకటన చేసింది. దేశంలో ఎక్కువగా మావోయిస్టుల ప్రభావం కలిగిన జిల్లాల సంఖ్య 6 నుంచి 3కు తగ్గిందని వెల్లడించింది. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుక్మా, నారాయణ్‌పూర్‌లే ఆ 3 జిల్లాలని తెలిపింది. దేశంలోని మొత్తం మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య 18 నుంచి 11కు తగ్గిందని కేంద్రం పేర్కొంది.

### బహుముఖ వ్యూహం

కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలను చేయిస్తోంది. సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక ఫోకస్ పెడుతోంది. అక్కడి యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలను పెంచుతోంది. ఆయా జిల్లాల్లో టెలికాం నెట్‌వర్క్‌లు, రోడ్లు, విద్యుత్ సప్లై వ్యవస్థలు, విద్యాసంస్థలను ఏర్పాటు చేయిస్తోంది. తద్వారా అక్కడిప్రజలు మావోయిస్టులతో ప్రభావితం కాకుండా జాగ్రత్తపడుతోంది. పర్యవసానంగా మావోయిస్టులలో

# కూటమిలో చీలికలు...?

- 10 స్థానాల్లో విపక్ష పార్టీల ఢీ
- ఆర్‌జేడీ, కాంగ్రెస్, సీపీఐ, అమీతుమీ!




**టి మీడియా. అక్టోబర్ 19,ఢిల్లీ బ్యూరో :** బిహార్ ఎన్నికల సంగ్రామం అనూహ్య మలుపు తీసుకుంది. విపక్ష ఇండియా (మహా ఘట్బంధన్) కూటమిలో చీలిక ఏర్పడింది. రాష్ట్రంలోని 243 అసెంబ్లీ సీట్లను పంచుకునే అంశంలో కూటమిలోని పార్టీలు ఏకాభిప్రాయాన్ని సాధించలేకపోయాయి. పర్యవసానంగా 10 సీట్లలో విపక్ష పార్టీలు కూటమి ఐక్యతను పక్కనపెట్టి, తమకు ఇష్టమైన అభ్యర్థులను రంగంలోకి దింపాయి. నాలుగు చోట్ల లాలూ ప్రసాద్ యాదవ్ రాజకీయ పార్టీ ఆర్‌జేడీని మిత్రపక్షం కాంగ్రెస్ ఢీకొంటోంది. మరో నాలుగు చోట్ల మిత్రపక్షం సీపీఐకి పోటీగా కాంగ్రెస్ అభ్యర్థులను బరిలోకి దింపింది. ఇంకో రెండు చోట్ల ఆర్‌జేడీతో మిత్రపక్షం వీఐపీ తలపడుతోంది. తొలివిడత పోలింగ్ జరగనున్న 121 స్థానాల్లో నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం (అక్టోబరు 20)తో ముగియనుంది. రాబోయే 24 గంటల్లో ఏం జరగబోతోంది ? విపక్ష కూటమిలోని పార్టీలు 10 సీట్లలో పరస్పర పోటీకి రెడీ అవుతాయా ? సయోధ్య కుదుర్చుకొని కూటమి తరఫున ఉమ్మడి అభ్యర్థులను నిర్ణయిస్తాయా ? రాజకీయంగా సున్నితమైన ఈ సీట్లలో ఏం జరగబోతోంది ? ఈ కథనంలో తెలుసుకుందాం.

### అంతర్గత పోరు

1.కహల్గావ్‌లో కలహం : బిహార్‌లోని కహల్గావ్ అసెంబ్లీ స్థానంలో రజనీష్ యాదవ్‌ను ఆర్‌జేడీ బరిలోకి దింపింది. కాంగ్రెస్ నుంచి ప్రవీణ్ కుశ్వాహ నామినేషన్ వేశారు. 2. లాల్‌గంజ్‌లో జంగ్ : లాల్‌గంజ్ అసెంబ్లీ సీటులో మున్నా శుక్లా కుమార్తె శివానీ శుక్లాకు ఆర్జేడీ టికెట్ ఇచ్చింది. ఆమెపై కాంగ్రెస్‌కు చెందిన ఆదిత్య కుమార్ రాజా నామినేషన్ వేశారు3. వైశాలిలో సమరం : వైశాలి స్థానంలో అజయ్ కుష్వాహాకు ఆర్‌జేడీ టికెట్ ఇచ్చింది. కాంగ్రెస్ నుంచి సంజీవ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. 4. వార్సలిగంజ్‌లో హోరాహోరీ : నవాడాజిల్లాలోనివార్సలిగంజ్ స్థానంలో కాంగ్రెస్ నేత మంతన్ సింగ్ నామినేషన్ వేశారు. ఆర్‌జేడీ నుంచి అనితా దేవి బరిలోకి దిగారు. 5. బచ్వారాలో వార్ : బెగుసరాయ్‌లోని బచ్వారా స్థానంలో సీపీఐ నేత అవధేష్ రాయ్ నామినేషన్ వేశారు. కాంగ్రెస్ నుంచి బిహార్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివ ప్రకాష్ అలియాస్ గరీబ్ దాస్ బరిలోకి దిగారు. 6. రాజ పకడ్ : వైశాలి జిల్లాలోని రాజ పకడ్రా అసెంబ్లీ సీటులో కాంగ్రెస్, సీపీఐ తలపడుతున్నాయి. సీపీఐ నేత మోహిత్ పాశ్వాన్ నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను ప్రతిమా దాస్ దక్కించుకున్నారు. ప్రతిమా దాస్ ప్రస్తుతం అక్కడి నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. 7. రోసెరా : సమస్తిపూర్‌లోని రోసెరా రిజర్వుడ్ అసెంబ్లీ సీటులో సీపీఐ అభ్యర్థి లక్ష్మణ్ పాశ్వాన్ నామినేషన్ వేశారు. కాంగ్రెస్ నేత బీకే రవి సైతం బరిలోకి దిగారు. 8. బిహార్ షరీఫ్ : బిహార్ షరీఫ్ అసెంబ్లీ స్తానంలోనూ కాంగ్రెస్, సీపీఐ తలపడుతున్నాయి. ఇక్కడి నుంచి సీపీఐ నేత శివకుమార్ యాదవ్ నామినేషన్ వేశారు. కాంగ్రెస్‌కు చెందిన ఉమర్ ఖాన్ సైతం బరిలోకి దిగారు. 9. గౌడ బౌరం : వీఐపీ పార్టీ అధినేత ముఖేష్ సాహ్ని తన తమ్ముడు సంతోష్ సాహ్నిని దర్భంగ జిల్లా గౌడ బౌరం స్థానంలో బరిలోకి దింపారు. ఆర్‌జేడీ ఇక్కడి నుంచి అఫ్జల్ అలీని పోటీ చేయిస్తోంది. అఫ్జల్ అలీ తన నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నట్లు ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని ఆయన ఖండించారు. 10. తారాపూర్ : తారాపూర్ అసెంబ్లీ స్థానంలో ఆర్‌జేడీ నుంచి అరుణ్ షా పోటీ చేస్తున్నారు. వీఐపీ పార్టీ నుంచి సకల్దేవ్ బింద్ బరిలోకి దిగారు. ఇక్కడి నుంచి అధికార ఎన్‌డీఏ కూటమి తరఫున డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి పోటీ చేస్తున్నారు.

### మాటల్లోనే ఐక్యత, బరిలో చీలిక

విపక్ష ఇండియా కూటమిలో ఏర్పడిన చీలికను చూపుతున్న ఈ 10 అసెంబ్లీ స్థానాలు రాజకీయంగా సున్నితమైనవి. రాబోయే 24 గంటల్లోగా వీటి విషయంలో ఆర్‌జేడీ, కాంగ్రెస్, వీఐపీ, సీపీఐలు ఏం చేస్తాయి? అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆయా చోట్ల ఉమ్మడి అభ్యర్థులను నిర్ణయించి, 2024 లోక్‌సభ ఎన్నికల తరహాలో ఐక్యతను చాటుకుంటాయా? పరస్పర పోటీకి, ఫ్రెండ్లీ కాంపిటీషన్ అనే ముసుగును తొడిగి వదిలేస్తాయా ? అనేది వేచిచూడాలి. తాము ఐక్యంగానే ఉన్నామని కాంగ్రెస్, ఆర్‌జేడీ చెబుతున్నప్పటికీ, తాజా పరిణామాలు ఇండియా కూటమిలో ఏర్పడిన చీలికను అద్దం పడుతున్నాయి.

### అధికారిక ప్రకటనలు లేకుండానే నామినేషన్లు

ఓ వైపు అధికార ఎన్‌డీఏ కూటమి సీట్ల సర్దుబాటులో సక్సెస్ అయింది. ఆరు పార్టీలతో కూడిన విపక్ష ఇండియా కూటమిలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి ఉంది. ఇప్పటివరకు సీట్ల పంపకాలపై ఇండియా కూటమి నుంచి అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు. ఎటువంటి ప్రకటన లేకుండానే, తొలి విడత పోలింగ్ జరిగే 121 స్థానాల్లో 125 మంది అభ్యర్థులను విపక్ష కూటమి పార్టీలు బరిలోకి దింపడం గమనార్హం. ఇండియా కూటమిలోని పార్టీలవారీగా చూస్తే, 72 సీట్లలో ఆర్‌జేడీ, 24 సీట్లలో కాంగ్రెస్, సీపీఐఎంఎల్ 14 సీట్లలో, వీఐపీ 6 సీట్లలో, ఐఐపీ 2 సీట్లలో అభ్యర్థులను నిలబెట్టాయి.

### రాహుల్, తేజస్వి సమావేశం రద్దు- 130 సీట్లలో ఆర్‌జేడీ పోటీ

ఇండియా కూటమికి పెద్దదిక్కు ఆర్‌జేడీ పార్టీ. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆర్‌జేడీ అత్యధికంగా 75 అసెంబ్లీ సీట్లను

మిగతా 3లో..

# ఏపీని ఏఐకి చిరునామాగా మారుద్దాం

**- సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్?**



**టీ మీడియా ,అక్టోబర్ 19 ,ఉండవల్లి :** రాష్ట్రానికి పెట్టుబడులతో పాటు పాజిటివ్ పాలసీ మేకింగ్‌పైనా సీఐఐ సదస్సులో చర్చ జరగాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పెట్టుబడులు, ఒప్పందాలకే వేదిక పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్, వివిధ అంశాలపై మేధోమథనం జరిగేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఏపీని ఏఐకి చిరునామాగా మారుద్దామనని ఆయన పిలుపునిచ్చారు. ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దావోస్ తరహాలోనే పెట్టుబడిదారులు, పాలసీమేకర్ల మధ్య చర్చలు జరిగేలా విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సును తీర్చిదిద్దాలని ఆదేశించారు.

మిగతా 3లో..




# ప్రగతి కోసం బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి

- మంత్రి నారా లోకేశ్
- ఆస్ట్రేలియాలో తెలుగు సమావేశానికి హాజరు

**టీ మీడియా ,అక్టోబర్ 19 ,అమరావతి బ్యూరో :**

ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఆస్ట్రేలియా పర్యాటనలో భాగంగా తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకుందామన్నారు. మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలని తెలిపారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు ఎన్ఆర్ఐలు అండగా నిలిచారని గుర్తుచేశారు. ఏపీకి గత 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. కేంద్ర సహకారం వల్ల గూగుల్ రాష్ట్రానికి వచ్చిందన్నారు.కూటమి ప్రభుత్వం పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోందని మంత్రి లోకేశ్ అన్నారు. అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా ఉండేలా కృషి చేస్తోందని చెప్పారు. తెలుగువారి సత్తాను ప్రపంచానికి పరిచయం చేసింది సీఎం చంద్రబాబేనని అన్నారు. ఆయన వయసు 75 ఏళ్లయినా 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారని చెప్పారు. వైఎస్సార్సీపీ హయాంలో చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు ప్రవాసాంధ్రులంతా ఆయనకు మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు.ఏపీలో డబులింజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ : "చాలా రాష్ట్రాల్లో డబులింజన్ సర్కార్లు ఉన్నాయి. కానీ ఏపీలో డబులింజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. ఒక్క జూమ్‌కాల్‌తో ఆర్సెలార్ మిత్తల్ కంపెనీ ఏపీలో పెట్టుబడులకు అంగీకారం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం




చంద్రబాబు కోరగానే ప్రధాని మోదీ సహకరించారు. పవన్ కల్యాణ్ సహకారంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. అన్నిరంగాల్లో రాష్ట్రం నంబర్ వన్‌గా ఉండేలా కృషి చేస్తోంది.పోలవరం పనులు పూర్తిచేసి నీరందిస్తాం. రాష్ట్రానికి మేలు చేసే ఎలాంటి అవకాశాన్ని కూడా వదిలిపెట్టవద్దు. ఆస్ట్రేలియా కంపెనీల్లో పనిచేసే తెలుగువారు ఏపీ అంబాసిడర్లలా పనిచేయాలి. మీ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టే అవకాశముంటే మాకు చెప్పండి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం. పెట్టుబడుల కోసం పక్క రాష్ట్రాలతో చిన్న చిన్న యుద్ధాలు జరుగుతున్నాయి. నన్ను ఎన్నో మాటలు అంటున్నారు క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్తున్నా. రాష్ట్రాలు పరస్పరం పోటీ పడితేనే భారత్ గెలుస్తుంది" అని లోకేశ్ చెప్పారు.

### ఆ అజెండాలో ఏపీని చేర్చాలి

అంతకుముందు ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ మెక్ కేతో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియా పెట్టుబడులకు సహకరించాలని కోరారు. ఆస్ట్రేలియా-ఇండియా స్టేట్ ఎంగేజ్‌మెంట్ అజెండాలో ఏపీని చేర్చాలన్నారు. ఆస్ట్రేలియా-ఏపీ సీఈవో రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతు ఇవ్వాలన్నారు. "ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో ఏపీకి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. తదుపరి సీఈవోల ఫోరం సెషన్‌లో ఏపీ భాగస్వామ్యాన్ని అనుమతించాలి. ప్రాధాన్యతా రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను అక్కడ ప్రదర్శిస్తాం" అని తెలిపారు.

### రోడ్ షోలలో పాల్గొననున్న లోకేశ్

అయితే లోకేశ్ నేటి నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. 'స్పెషల్ విజిట్స్ ప్రోగ్రాం'లో పాల్గొనాల్సిందిగా ఆస్ట్రేలియా ప్రభుత్వం తరఫున ఆ దేశ హై కమిషనర్ ఆహ్వానం మేరకు ఆయన అక్కడ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాలోని విశ్వవిద్యాలయాల్ని సందర్శించి అధునాతన బోధనా పద్ధతుల్ని అధ్యయనం చేస్తారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతం కోసం రోడ్ షోలలో పాల్గొననున్నారు. పలువురు పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులతో చర్చలు జరిపి రాష్ట్రానికి ఆహ్వానించనున్నారు.



## కానిస్టేబుల్‌ని చంపిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

- అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షులు బ్రహ్మం

**టీ మీడియా అక్టోబర్ 19, మెదక్ జిల్లా ప్రతినిధి:**

కేసు విచారణకై పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్న క్రమంలో నిందితుడు కానిస్టేబుల్ పై కత్తితో దాడి చేసి హత్య చేసి పారిపోవడం, దుర్మార్గమని, ఇలాంటి వ్యక్తిని కఠినంగా శిక్షించాలని అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షులు బ్రహ్మం అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మాట్లాడుతూ నిజామాబాద్ పట్టణంలో శనివారం నాడు ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని కానిస్టేబుల్ హత్య చేసిన నిందితున్ని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తేనే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావన్నారు. ఇలాంటి వ్యక్తులపై తెలంగాణ ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఉక్కు పాదం మోపాలని, మరలా ఇలాంటి సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కానిస్టేబుల్ కుటుంబానికి ప్రభుత్వం తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కాల రాములు, బీజేవైఎం అధ్యక్షులు నీలి రమేష్, నాయకులు పెంటయ్య, బేతయ్య, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

# 300 గడపలు 350 మంది ఉద్యోగులు

- అందరికీ ఆదర్శంగా నిలుస్తోన్న పెద్ద తండా

**టీ మీడియా, అక్టోబర్ 19, కంభంవారిపల్లి :**



కొన్ని ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేకపోతే ఇతర ప్రాంతాలకు వెళ్లి జీవనం సాగిస్తూ ఉంటారు. కానీ ఈ గ్రామస్థులు మాత్రం ఇంటికో ఉద్యోగం సాధించి చూపిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ఎంతో మంది యువత కల. అయితే ప్రభుత్వ ఉద్యోగాలకు ఉన్న పోటీ గురించి మనకు తెలిసిందే. పోస్టులు వందల్లో ఉంటే ఆశావహులు లక్షల్లో ఉంటారు. మరో వైపు జిల్లా, జోన్? స్థాయిల్లో ఓపెన్ కేటగిరీ, రిజర్వేన్? కేటగిరీలు ఉంటాయి. దీంతో అనేక మంది వెనకడుగు వేస్తారు. కానీ కొందరు మాత్రం తాము అనుకున్న లక్ష్యం వైపే అడుగులు వేస్తూ పట్టుబట్టి మరీ ఉద్యోగాలను సాధిస్తున్నారు. అలాంటి కోవకు చెందినవారే పెద్ద తండాలోని యువత.ప్రతి ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగులు : అన్నమయ్య జిల్లా కంభంవారిపల్లి మండలం జిల్లేళ్లమంద పంచాయతీలోని పెద్ద తండా అనేది మారుమూల అటవీ ప్రాంతంలోని గ్రామం. ఇక్కడ కనీస సౌకర్యాలకు ఆమడ దూరం. కళాశాలకు వెళ్లాలంటే 50 కిలోమీటర్లు పైగానే ప్రయాణించాలి. అటువంటి గ్రామంలో ఇంటికో ఉద్యోగి ఉన్నారంటే నమ్ముతారా! కానీ ఇది నిజం. చదువు విలువ తెలుసుకుని ప్రతి ఇంట్లో విద్యా సుమగంధాలు పూయిస్తున్నారు. అందుకే ఒక్కో ఇంట్లో ఇద్దరు ఉద్యోగులు కూడా ఉన్నారు. అదీ ప్రభుత్వ కొలువుల్లో ఉద్యోగాలు సాధించి యువత జౌరా అనిపిస్తున్నారు .సుమారు 40 సంవత్సరాల క్రితం ఇక్కడ ఎలాంటి వసతులు లేవు. విద్య, వైద్యం అందని ద్రాక్ష. అలాంటి గ్రామం నేడు అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఊళ్లో ఇక్కడ సుమారు 300 గడపలు ఉండగా ఉద్యోగులు సుమారు 350 మంది ఉన్నారు. అటవీ ప్రాంతం కావడంతో పూర్వీకులు కట్టెలు కొట్టి, అడవిని నమ్ముకొని జీవనం సాగించేవారు. తమ కష్టం పిల్లలు పడకూడదని, కష్టపడి చదివించారు.పిల్లలు కూడా తల్లిదండ్రుల కష్టాన్ని చూసి, కష్టపడి చదివారు. ఎక్కువ మంది పట్టణ ప్రాంతాల్లోని వసతి గృహాల్లో ఉంటూనే చదివి, ఉన్నత స్థాయికి ఎదిగారు. ఇక్కడ ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్స్, పోలీసులు, టీటీడీ ఉద్యోగులు, వైద్యులు, బ్యాంకు మేనేజర్లు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగులు ఉన్నారు. ప్రతి ఒక్కరూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారే కావడం గమనార్హం.ఈ గ్రామం గురించి ఎవరికీ తెలియకపోయినా : అలాగే అనంతపురం జిల్లాలోని గాజులపల్లి గ్రామంలో ఇంటికో ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారు. జిల్లాలోని గుత్తి మండలంలోని ఇసుకరాళ్లపల్లి పంచాయితీ పరిధిలోని ఓ చిన్న గ్రామం గాజులపల్లి. ఈ గ్రామం గురించి ఎవరికీ తెలిసి ఉండకపోవచ్చు. ఎందుకంటే ఇది ఒక మారుమూల గ్రామం. ఈ గ్రామాల్లో నివాసించే వారు పొట్ట కూటి కోసం వ్యవసాయం, కూలీ పనులు చేస్తారు. వారి పిల్లల భవిష్యత్? కోసం ముందు చూపుతో ఆలోచించి ఉన్నత చదువులు చదివిస్తున్నారు. దీంతో ఇంటికో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగి ఉండడం గమనర్హంగా చెప్పవచ్చు. కానిస్టేబుల్?, టీచర్స్, రైల్వే, ఐటీ, నేవీ ప్రభుత్వ కొలువులు మాత్రమే కాదు. ప్రైవేట్ రంగాల్లో సాఫ్ట్?వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు.గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగం ఎవరైనా ఒకరు సాధిస్తేనే ఎంతో గొప్పగా చెప్పుకుంటారు. అలాంటిది చిన్న మారుమూల గ్రామంలో పదుల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారు ఉన్నారంటే ఆశ్చర్యం కలగకమానదు. గుత్తి మండలంలోని ఇసుకరాళ్లపల్లి పంచాయతీలోని గాజులపల్లి గ్రామం ఈ ఘన కీర్తిని సాధించింది. ఆ గ్రామంలో 80 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఇంటికో ఉద్యోగి ఉండటం విశేషమనే చెప్పాలి.ఓ ఉమ్మడి కుటుంబంలో అయితే ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లు, మరో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారు. ఆయా కుటుంబాలన్నీ వ్యవసాయం, కూలీ పనులు చేస్తూనే వారి పిల్లల్ని ఉన్నతంగా చదివిస్తున్నారు. గ్రామంలో 1985లో రామాంజనేయులు అనే వ్యక్తి మొదటగా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించారు. అప్పటి నుంచి ఈ పరంపర ఆ గ్రామంలో కొనసాగుతుండటం విశేషం.




# అగ్నిమాపక సేవలు హర్షనీయం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టీ మీడియా అక్టోబర్ 19, మెదక్ జిల్లా ప్రతినిధి:**

జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాల సేవలు హర్షనీయం,ఫైర్ డిపార్ట్మెంట్ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు అన్నారు.ఆదివారం రామాయంపేట మండలంలోని అగ్నిమాపక కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.ఫైర్ స్టేషన్లో, కేంద్రంలో పలు రకాల పరికరాల పనితీరు, వాహనాల ఉపయోగం సిబ్బంది హాజరు పట్టికలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాల సేవలు హర్షనీయం తెలిపారు.అగ్నిమాపక సిబ్బంది శిక్షణ, పరికరాలు, భవన భద్రతా నియమాలు వంటి అంశాలపై అధికారులకు సూచనలు అందించామన్నారు.ఆపద సమయాల్లో ప్రజలనుంచి వచ్చేటు వంటి ఫిర్యాదులకు వెంటనే స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ నుంచి డిప్యూటీ ఎంఆర్ఓగా

**టి మీడియా,అక్టోబర్ 19, కరీంనగర్ క్రైమ్:**



కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ తోకల శైలుకిరణ్,తాజాగా విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో సత్తా చాటారు.ప్రిపరేషన్ సమయంలోనే ఆమె తండ్రిగారు కన్నుమూసిన,తన పట్టుదలతో చదువును కొనసాగించి లక్ష్యం సాధించారు.శనివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక వద్ద జరిగిన కార్యక్రమంలో ఆమె నియామకపత్రం అందుకున్నారు.అనంతరం ఆమెకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో నియామకం పొందారు.కష్టసమయంలో ధైర్యాన్ని కోల్పోకుండా,పట్టుదలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆమె నిరూపించారు.భవిష్యత్తులో భర్త తోకల బాలరాజు సహకారంతో ప్రజలకు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.

## గ్రామ ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు

- మాజీ సర్పంచ్ నాయి కోటి సుప్రజా భాస్కర్

**టీ మీడియా అక్టోబర్ 19, మెదక్ జిల్లా ప్రతినిధి:**



గ్రామ ప్రజలకు యువజన సంఘాల నాయకులకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ నాయికోటి సుప్రజా భాస్కర్, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలే వెలుగుల పండుగ దీపావళి, ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, పిల్లలు పటాకులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. లక్ష్మీదేవి అనుగ్రహంతో అందరికీ శుభం చేకూరాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**టీ మీడియా అక్టోబర్ 19: ముదిగొండ :**



మండల పరిధి ముత్తారం గ్రామ స్కూల్ దగ్గర సమీప రోడ్డు మార్గంలో గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది వనం వారి కృష్ణాపురం గ్రామానికి చెందిన నీరుకొండ మాధవరావు(70) సొంత గ్రామం నుండి ముత్తారం గ్రామంలో ఉన్న తన చేనులో పని చేస్తున్నా కూలి వాళ్లకు త్రాగునీరు తీసుకొని మధ్యాహ్నం 12:30 సమయంలో తన ద్విచక్రం వాహనం పై వెళుతున్న మార్గంలో రోడ్డు పై కుప్పకూలీ పడి ఉండటంతో గమినించిన స్థానికులు అతనికి సి.పి.ఆర్ (ప్రథమ చికిత్స) చేపట్టారు ఫలితం లేకపోవడంతో మృతి చెందడని గ్రహించి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతి దేహాన్ని ఇంటికి తరిలిండం జరిగింది.రైతు వారిగా అందరితో కలిసి మెలిచి ఉండి ఒక్కసారిగా ఇలా కావడంతో మాధవరావు కుటుంబంతో పాటు గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి.

## త్వరలో ఆన్‌లైన్ ఆర్టీఐ విధానం

- సిసిఆర్ మెంబర్ షరీఫ్

**టీ మీడియా అక్టోబర్ 19 కొణిజర్ల :**




తెలంగాణ మాదిగ హక్కుల దండోరా సమాచార హక్కు చట్ట పరిరక్షకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ పి.వి. శ్రీనివాస్ ను సిసిఆర్ మెంబర్ మర్యాద పూర్వకంగా షరీఫ్ కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్టిఐ లో మార్పులు చేయాలని ప్రజలకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే విధానాన్ని తీసుకురావాలని,దీంతో మండల, జిల్లా స్థాయి లోని దరఖాస్తుల సమాచారం కమీషనర్ మానిటరింగ్ సులభతరం అవుతుందని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే అనేక మండల, గ్రామ స్థాయిలో ఆర్టీఐ, సిటిజన్ బోర్డులను పెట్టడం లేదని ఆయన తెలియజేశారు.ఈ విషయం పై స్పందించిన కమీషనర్చర్చలు జరుగుతున్నాయని అందుబాటులోకి ఆన్ లైన్ విధానము తెస్తామని,అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిటిజన్, ఆర్టీఐ బోర్డులను పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.



## కురుమ సంఘం భవనాన్ని నిర్మింపచేస్తాం

- ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

**టీ మీడియా, అక్టోబర్ 19,మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ డివిజన్ 132 బీరప్ప నగర్లోనీ కామరాతి బీరప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో నూతనంగా నూతనంగా తన సొంత ఖర్చుతో నిర్మించేస్తున్న కమ్యూనిటీ హాల్ భవనాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవాలకు, సామాజిక కార్యక్రమాలకు కేంద్రంగా కురుమ సంఘం భవనాన్ని నిర్మింపచేస్తామన్నారు. భవన నిర్మాణం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఎన్ని నిధులైనా వెచ్చించి భవనాన్ని నిర్మింపచేస్తామన్నారు. అంతకముందు కామరాతి బీరప్ప దేవాలయంలో ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీరప్ప దేవాలయం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని పూల బొకే, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం చైర్మన్ నార్లకంటి నాగేష్, ప్రెసిడెంట్ చంద్రయ్య నార్లకంటి, ప్రధాన కార్యదర్శి చెవ్వ మహేందర్, కోశాధికారి నార్లకంటి విష్ణు, పెద్ద కుర్మ గొరిగె యాదయ్య, షెల్లోజి గొరిగె సత్తయ్య, నార్లకంటి పెంటయ్య, ఉలిపి మల్లేష్, నార్లకంటి దుర్గయ్య, ఉలిపి సత్తయ్య, నార్లకంటి నరసింహ, దుర్గయ్య, నార్లకంటి బాలయ్య, నల్ల ప్రసాద్, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు మద్దతు ధర కల్పించాలి

- వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలి - సిపిఎం

**టీ మీడియా, అక్టోబర్ 19, సింగరేణి (కారేపల్లి) :**




ఆకాల వర్షాలు, చీడ పీడలను తట్టుకోని రైతు చేతికి పంట వస్తున్న దశలో రైతు మద్దతు ధర అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం బృందాల ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లి మండలం మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాల్లో పంటలను పరిశీలించాయి. అధిక వర్షాలతో పత్తి పంట ఎదుగుదల లేక, గిట్టబారి పోవటం, పత్తికాయ నల్లబడటంను వారు పరిశీలించారు. వరి పోలాలు చీడపీడలతో తాలు అధికంగా కనిపిస్తుందని రైతులు సీపీఐ(ఎం) నేతలకు వివరించారు. అధిక వర్షాలతో పెసర పంట చేతికి రాకుండా పోయిందనిరైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితి సరిగా లేక పంటలు రక్షించుకోవటానికి రైతులు అవస్థలు పడ్డారన్నారు. యూరియా కొరతతో రైతుకు పంట పెట్టుబడి విపరీతంగా పెరిగిందన్నారు. రైతుకు గిట్టుబాటు కావాలంటే పత్తి కొనుగోలు సీసీఐ కేంద్రాలను జరిపించి రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కారేపల్లిలో వెంటనే సీసీఐ కేంద్రాన్ని తెరిచి మద్దతు ధర రూ.7710తో కొనుగోలు ప్రారంభించాలన్నారు. అధిక వర్షాలతో పంటలు నష్టపోయాయని వాటిని అంచనా వేసిన ప్రభుత్వం పరిహారం ఇవ్వటంలో జాప్యం చేస్తుందన్నారు. పంట నష్టపోయినరైతులను ఆదుకోవాలని కోరారు. యాసంగిలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంకు ఇంతవరకు బోనస్ రైతు ఖాతాలలో జమ చేయలేదన్నారు. వచ్చే రభీకి సంబంధించి వెంటనే రైతు భరోసా పైకాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు పోతర్ల నాగేశ్వరరావు, నాయకులు కరపటి సీతారాములు, కుర్సం శ్రీను, బొజెడ్ల గోవిందరావు, వల్లపు లింగయ్య, కరపటి లక్ష్మయ్య, పాయం ఎర్రయ్య పాల్గొన్నారు.



## ఆదివాసీ బిడ్డ ఉన్నతచదువుకు ఆర్థిక సాయం

- ఆదివాసీ సంఘాలచే రూ.1,13,616 అందజేత

**టీ మీడియా, అక్టోబర్ 19, సింగరేణి (కారేపల్లి) :**

ఆదివాసీ బిడ్డ ఉన్నత చదువులకు ఆదివాసీ దాతలు, గోండ్వానా పౌండేషన్, ఆదివాసీ విద్యాసహాయకేంద్రం, ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ పరిషత్ లు ఆదివారం ఆర్థిక సాయం అందించాయి. ఇల్లందు మండలం ఒడ్డుగూడెంకు చెందిన చీమల సైదులు(సాగర్) కుమార్తె చీమల దేవకినందన్ ఐఐటీ గుజరాత్‌లో సీటు సాధించింది. ఫీజులకు ఇబ్బందులు పడుతుండటంతో విషయం తెలుసుకున్న ఆదివాసీ సంఘాలు ముందుకు వచ్చి ఆదివాసీ దాతలు, గోండ్వానా పౌండేషన్, ఆదివాసీ విద్యాసహాయకేంద్రం ద్వారా సేకరించిన రూ. 1,01,116/- ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ పరిషత్ (2013 పోలీస్‌శాఖ) ద్వారా రూ. 12,500/- మొత్తం 1,13,616/- లను యువతి చీమల దేవకినందన్ కు అందజేశారు. చదువులలో ప్రతిభ చూపుతున్న ఆమెను అదివాసీ నాయకులు సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, అడ్మిషన్ పొందిన వెంటనే ఫీజులు చెల్లించే విధంగా ఐటీడీఏ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈసంధర్భంగా దాతలకు గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు కఅతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నేతలు ముక్తిరాజు, కోడం వెంకటేశ్వర్లు, పొదెం రామ్మూర్తి లు భద్రాద్రి జిల్లా తుడుందెబ్బ కార్యదర్శి మోకాళ్ళ సతీష్ కుమార్, సింగరేణి మండల అధ్యక్షులు పులసం భద్రం, నాయకులు జబ్బా రామమూర్తి, ఆదివాసి ఉద్యోగుల సంఘం నాయకులు పూనెం సారయ్య, ఎట్టి పూర్ణచందర్‌రావు, గ్రామ పెద్దలు ఈసం ఈరన్న, కుంజ రామనాథం, బొర్ర వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణిలో పట్టుబడ్డ పురుగు మందులు

**టీ మీడియా, అక్టోబర్ 19, సింగరేణి (కారేపల్లి):**



ఖమ్మం జిల్లా సింగరేణి మండలం లో రైతులకు ఎటువంటి రసీదులు లేకుండా పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా ను పక్కా సమాచారంతో సింగరేణి ఏవో బట్టు అశోక్ కుమార్ పట్టుకున్నారు. వివరాలలోకి వెళ్తే ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పండితాపురంలోని ఓ ప్రైవేటు దుకాణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, ప్రైవేటు కంపెనీలకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఎటువంటి రసీదులు లేకుండా సింగరేణి మండలంలో నేరుగా రైతులకే విక్రయాలు జరుగుతుండగా పక్కా సమాచారంతో పట్టుకోవడం జరిగింది. ఈ విషయంపై విచారించగా వారి దగ్గర ఉన్న మందులకు ఎటువంటి రసీదులు లేకపోవడంతో వాటిని స్వాధీన పరుచుకొని పంచనామా నిర్వహించి విచారణ చేస్తామని ఏవో తెలిపారు.



# అందరూ ఆహ్వానితులే

- సదర్ సమ్మేళనం 2 నవంబర్ 2025

**టీ మీడియా, అక్టోబర్ 19,మేడ్చల్:**

ఆదివారం రోజు జగద్గిరిగుట్ట మల్లన్న ఆలయ ప్రాంగణంలో జెకె శేఖర్ యాదవ్ సదరు కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో నవంబర్ 2 తారీకు జగద్గిరిగుట్ట లో జరిగే 16 వ సంవత్సర జగద్గిరిగుట్ట సదర్ సమ్మేళనాన్ని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సదర్ సమ్మేళనంగా ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ యొక్క సదరుకు వైస్ చైర్మన్ గా అంజలి యాదవ్ ని, అధ్యక్షులుగా జగదీష్ యాదవ్ ని, ప్రధాన కార్యదర్శిగా సాధు యాదవ్ నుట్రెజరర్ ఎర్రగొల్ల నాగరాజు యాదవ్ ని శేఖర్ యాదవ్ గారు నియమించారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ యొక్క సదర్ సమ్మేళనం నవంబర్ రెండో తారీఖున కనుల పండుగగా జరుపుకోవాలని ఈ యొక్క సమ్మేళనంలో కుత్బుల్లాపూర్ యాదవ సోదరులు శ్రేయోభిలాషులు అత్యధికంగా పాల్గొని ఈ యొక్క సదన్ను దిగ్విజయం చేయాలని పార్టీలకు అతీతంగా జరుపుకొని మంచి సాంప్రదాయాన్ని భావితరాలకు అందియాలని శేఖర్ యాదవ్ కోరారు ఈ యొక్క కార్యక్రమంలో కుమార్ యాదవ్ రాజు యాదవ్ శ్రీకాంత్ ఆంజనేయులు నరసింహ శేఖర్ బాలు శ్రీకాంత్, కుల బంధువులందరూ పాల్గొన్నారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

• జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**టీ మీడియా ,అక్టోబర్ 19,మెదక్ జిల్లా ప్రతినిధి:** ప్రజల జీవితాల్లో దీపావళి పండగ కోటికాంతులు నింపాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకాంక్షించారు. చీకటి నుంచి వెలుగులోకి... చెడుపైన మంచి... దుష్టశక్తులపైన దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. మెదక్ జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ పండగను ఆనందోత్సాహాలతో కుటుంబసభ్యుల మధ్య జరుపుకోవాలని కోరారు. పండగ సందర్భంగా బాణాసంచా కాల్చే సమయంలో అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండుగను ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆనందంగా జరుపుకోవాలన్నారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలిగి ప్రతి ఇంటా కోటి ఆనంద దీపాలు వెలగాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకాంక్షించారు.

## దశదినకర్మలో పాల్గొన్న నేతలు



**టీ మీడియా, అక్టోబర్ 19,మేడ్చల్:** తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి విజ్జయ్య దశదినకర్మ సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్ లో మాజీ మంత్రివర్యులు, నర్సాపూర్ శాసనసభ్యులు శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్జయ్య సాదాసీదా జీవనశైలి గల, సామాజిక సేవకు ప్రాధాన్యతనిచ్చిన వ్యక్తి అని, ఆయన స్ఫూర్తితో ఎర్రోళ్ల శ్రీనివాస్ ప్రజాసేవలో అచంచలంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, బంధువులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన మాజీ ఎమ్మెల్యే



**టీ మీడియా, అక్టోబర్ 19,మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద మల్లు చంద్ర శేఖర్ పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సందర్భంగా మరింత వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక స్తోమత లేకపోవడంతో మాజీ ఎమ్మెల్యే ని కలిసిన వెంటనే మంజూరు చేసిన లక్ష యాభైవేల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేపించడం జరిగింది.అనంతరం లబ్దిదారుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కి, సహ మంత్రివర్యులకు, కూన శ్రీశైలం గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, గుబ్బల రమణ, పాటిల్, సతీష్, సదానంద్, తదితరులు పాల్గొన్నారు

## ఏపీని ఏఐకి చిరునామాగా మారుద్దాం

అంశాల వారీగా చేపట్టే ఈ సెషన్లలో విధానాలపై మేధోమథనం జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, ప్రజలకు మేలు జరుగుతుందని సీఎం అన్నారు.

### వివిధ అంశాలపై చర్చించేలా కార్యాచరణ

ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్స్, ఆరోగ్య రంగం, ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ, స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ లాంటి అంశాలపై సదస్సులో చర్చించాలన్నారు. స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, చైన్ లింకేజ్తో పాటు నాణ్యమైన ఉత్పత్తుల తయారీ లాంటి అంశాలపైన చర్చించాలని సూచించారు. లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, వేర్ హౌస్, కోల్డ్ స్టోరేజిలు లాంటి అంశాలతో పాటు అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్లో విలువ జోడింపు, స్వచ్ఛ ఆంధ్రా, సర్క్యులర్ ఎకానమీ, పీ4 లాంటి అంశాలపై కూడా చర్చించేలా కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు.

### 15 బిలియన్ డాలర్లతో పెట్టుబడి

పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వ పాలసీలే కీలకం అవుతాయని, వీటి వల్లే గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ కంపెనీలు ఏపీలో భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చాయని చంద్రబాబు అన్నారు. మొత్తం 15 బిలియన్ డాలర్ల అతిపెద్ద పెట్టుబడితో గూగుల్ సంస్థ విశాఖలో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేస్తోందని వివరించారు. గూగుల్ రాకతో విశాఖ హ్యాపెనింగ్ సిటీగా మారిందన్నారు. సానుకూల విధానాలతోనే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వచ్చే అవకాశం ఉందని, తద్వారా సంపద సృష్టికి ఆస్కారం కలుగుతుందని చెప్పారు. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల నైపుణ్యం నిరంతర ప్రక్రియగా ముందుకు సాగాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. మానవ వనరులే మనకు ఉన్న అతిపెద్ద మూలధనమని ఆయన అభిప్రాయపడ్డారు. వీటన్నిటిపైనా భాగస్వామ్య సదస్సులో చర్చ జరగాలని స్పష్టం చేశారు.

### అంతర్జాతీయ స్థాయిలో భాగస్వామ్య సదస్సు

విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హెూం స్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని చంద్రబాబు ఆదేశించారు. జాతీయ స్థాయిలో ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యా సంస్థలు కూడా హాజరయ్యేలా చూడాలన్నారు. దేశ ప్రయోజనాలు ఆశించి అంతర్జాతీయ స్థాయిలో భాగస్వామ్య సదస్సును నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. సదస్సులో చర్చించాల్సిన వివిధ అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ లాంటి కార్యక్రమాలు కూడా అనుసంధానించాలని తెలిపారు. ఏపీ టూ ఏఐ నినాదం: వన్ ఫ్యామిలీ వన్ ఏఐ తరహాలో ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. భాగస్వామ్య సదస్సులో ఏపీలో వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రజంటేషన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లు, అమరావతి బ్లూ గ్రీన్ కేపిటల్, వాటర్ సెక్యూరిటీ, ఫ్యూచరిస్టిక్ వర్క్ ఫోర్స్, సుపరిపాలనలో టెక్నాలజీ అనుసంధానం లాంటి అంశాలను ప్రస్తావించాలని తెలిపారు. 21వ శతాబ్దం భారత్దే అన్న విధానంలో ప్రజంటేషన్ ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు పరిశ్రమల శాఖామంత్రి టీజీ భరత్, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఈడీబీ అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా భారత పరిశ్రమల సమాఖ్య డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, సీఐఐ ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 42శాతంసాధించే వరకు ఉద్యమం

• బంద్ ను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు

• బీసీ సంఘాల నాయకుల సమావేశంలో గుండాల కృష్ణ



**టి మీడియా,అక్టోబర్ 19,ఖమ్మం:** బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించే వరకు ఉద్యమం ఆగదని బిఆర్ ఎస్ ,బీసీ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ స్పష్టం చేశారు. ఈమేరకు ఖమ్మం లో ఆదివారం జరిగిన బీసీ కులాల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల అమలు బిల్లు పై హైకోర్టు స్టే విధించడవల్ల నే నిరసనగా బంద్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. రిజర్వేషన్ల అమలుకోసం కాంగ్రెస్ ,బిజెపి పార్టీలు బంద్ లో పాల్గొనడం వల్ల వారి బాధ్యత మరింత గాపెరిగిందన్నారు. దీనిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ 9వషెడ్యూల్ లో బిల్లు చేర్చడానికి ఉద్యమించాలని,బిజెపి పార్టీ పార్లమెంటు లో ఆబిల్లు ఆమోదం పొందేందుకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిజెపి, కాంగ్రెస్ పార్టీలు భవిష్యత్ లో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. బంద్ విజయవంతానికి కృషి చేసిన రాష్ట్రకార్పొరేషన్ల ఛైర్మన్ లు నాయుడు సత్యనారాయణ,రాయల నాగేశ్వర రావు,సీపీఐ( ఎం ) నాయకులు పోతినేని7 సుదర్శన్,నున్నా నాగేశ్వర్రావు,సిపిఐ నాయకులు భాగం హేమంత రావు, దండి సురేష్,సిపిఐ(ఎం ఎల్ మాస్ లైన్) సిపిఐ(ఎం ఎల్ ప్రజాపంథా), సీపీఐ ( ఎం ఎల్ న్యూడెమోక్రసీ) నాయకులు పోటు రంగారావు,ఆవుల అశోక్, గాగినేపల్లి వెంకటేశ్వర్లు,టీడీపీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్ చంద్ర,కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఎం.ఎస్. పి, నాయకులు తూ రుగంటిఅంజయ్య,బి.ఎస్. పి నాయకులు చెరుకుపల్లి నాగేశ్వరరావు,ఎం.ఆర్. పీ ఎస్,ఎస్సి, ఎస్టీ , ఉపాధ్యాయ,విద్యార్థి, ఉద్యోగ సంఘాలకు,కిరాణం అండ్ జాగిరీ,పెట్రోల్ బంకుల యాజమాన్యాలకు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్ లోనూ రిజర్వేషన్ ల సాధనకోసం జరిగే ఆందోళనలకు కూడా ఇదే తరహా మద్దతు అందించాలని కోరారు ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు కురాకుల నాగభూషణం,బొమ్మా రాజేశ్వర రావు,కత్తి నెహ్రూ ,మేకల సుగుణా రావు, పెరుగు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# భారత్, బంగ్లాదేశ్‌లో ఓట్లు

• ఓటరు జాబితాలో బయటపడిన విషయం



**టి మీడియా. అక్టోబర్ 19,ఢిల్లీ బ్యూరో:** బంగాల్?లోని ఉత్తర 24 పరగణా జిల్లాలో నివసిస్తున్న ఓ వైద్యుడి కుటుంబానికి భారత్, బంగ్లాదేశ్ ఓట్లు ఉన్నాయి. రెండు దేశాల ఓటరు జాబితాలోనూ ఆ ఫ్యామిలీ పేర్లున్నాయి. దీంతో ఒక్కసారిగా గందరళగోళం నెలకొంది. ఈ క్రమంలో ఆ ఫ్యామిలీ ఫేక్ పత్రాలతో భారత్?లో ఓటు హక్కు పొందిందా? వారు బంగ్లాదేశీయులా లేక భారతీయులా? అక్రమంగా భారతీయ పౌరసత్వం పొందారా? అనే కోణంలో బంగాల్ పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

### రెండు దేశాల్లో ఓట్లు

వైద్యుడి కుటుంబ సభ్యులందరి పేర్లు భారత్, బంగ్లాదేశ్ రెండు దేశాల ఓటరు జాబితాలో ఉన్నాయి. వారికి ఇరుదేశాల ఓటరు కార్డులు ఉన్నాయి. అలాగే భారత్?కు చెందిన ఆధార్ కార్డులు ఉన్నాయి. కాగా, తారకనాథ్ ధాలీ, అతడి కుటుంబ సభ్యులు బంగ్లాదేశ్?లోని సతి?రాకు చెందినవారని తెలుస్తోంది. వారు పైరగచ్ఛి ప్రాంతంలో ఒక ఇల్లు కూడా నిర్మించుకున్నారు. ప్రస్తుతం ఆ ఇంట్లోనే నివసిస్తున్నారు. తారకనాథ్ కుటుంబానికి బెర్గమ్-2 గ్రామ పంచాయతీలోని బూత్ నంబర్ 164లో ఓట్లు ఉన్నాయి. అధికారుల దర్యాప్తు తర్వాత వారి పేరు బంగ్లా, భారత్ ఓటరు జాబితాలో ఉన్నట్లు తెలిసింది.

### స్థానికులు ఆరోపణలు

తారకనాథ్ కుమారుడు గౌతమ్ వృత్తిరీత్యా వైద్యుడని, అందుకే ఆ కుటుంబం గోబర్ధంగా ప్రాంతంలో బాగా పాపులర్ అని స్థానికులు తెలిపారు. అయితే తారకనాథ్ కుటుంబం మాత్రమే కాదు, అతని బంధువులు కొందరు ఇటీవల భారత్?కు వచ్చి ఇక్కడ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకున్నారని ఆరోపించారు. వారిలో కొందరు ప్రభుత్వ ఉద్యోగాలు కూడా చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు.

### ఆరోపణలను ఖండించిన తారకనాథ్

తమ కుటుంబం చాలా సంవత్సరాల క్రితం బంగ్లాదేశ్ నుంచి బంగాల్?కు వచ్చేసిందని ఇరుదేశాల్లో ఓట్లు ఉన్న కుటుంబానికి చెందిన పెద్ద తారకనాథ్ ధాలీ తెలిపాడు. ఇప్పుడు తమకు బంగ్లాదేశ్?తో ఎటువంటి సంబంధం లేదన్నాడు. "చాలా కాలం క్రితం బంగ్లాదేశ్?లో మాకు ఒక ఇల్లు ఉండేది. కానీ ఇప్పుడు అక్కడ ఏమీ లేదు. మేం భారత్?కు వచ్చి 14-15 ఏళ్లు అయ్యింది.అతను బంగ్లాదేశ్?లో కాదు, భారత్?లోనే చదువుకున్నాడు" అని తారక్ నాథ్ తెలిపారు.

### అధికారులపై స్థానికులు ప్రశ్నల వర్షం

మరోవైపు, స్థానికులలో ఒక వర్గం తారక్?నాథ్ కుటుంబ పౌరసత్వం గురించి ప్రశ్నలు లేవనెత్తారు. బంగ్లాదేశ్ పౌరులుగా ఉన్నప్పటికీ వారు ఈ దేశ ఓటర్లుగా ఎలా మారుతారని అడిగారు. బంగ్లా ఓటర్లుగా ఉన్నప్పటికీ వారు భారత్ ఆధార్ లేదా ఓటరు కార్డులను ఎలా పొందారు? ఈ చట్టవిరుద్ధమైన చర్యలో వారికి ఎవరైనా సహాయం చేశారా? అలా అయితే, పోలీసు యంత్రాంగం ఏమి చేస్తోంది? అని ప్రశ్నించారు.

### టీఎంసీ ఏమందంటే?

"తారక్?నాథ్ ధాలీ, అతడి కుటుంబ సభ్యులు రెండు దేశాల ఓటర్లని నాకు ఎటువంటి సమాచారం లేదు. ఓటర్ జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రారంభిస్తే అసలు విషయం బయటపడుతుంది. అప్పుడు చట్టం ప్రకారం ఏమి జరిగితే అది జరుగుతుంది. అయితే, నేను ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తాను. ఎవరు తప్పు చేసినా చర్యలు తీసుకుంటాం" అని బెర్గమ్-2 గ్రామ పంచాయతీ అధిపతి ఝుమా ఘోష్ తెలిపారు.కాగా, బిహార్?లో ఇప్పటికే ఓటర్ జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నిర్వహించిన ఈసీ, 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బంగాల్?లో కూడా ఎస్ఐఆర్?ను చేపట్టడానికి సిద్ధమవుతోంది. అయితే తాజాగా అదే జిల్లాలోని గోబర్ధంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని బెర్గమ్-2 గ్రామ పంచాయతీ ప్రాంతంలో ఒక వైద్యుడి కుటుంబానికి బంగ్లాదేశ్, భారత్?లోనూ ఓటు ఉండడం కలకలం రేపుతోంది.

# మహారాష్ట్రలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు



• నిజమైన ఓటర్లను అవమానించడమేనన్న ఠాక్రే

**టీ మీడియా, అక్టోబర్ 19, ముంబై :** మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల బోగస్ ఓట్లు నమోదైనట్లు ఆరోపించారు మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్? ఠాక్రే. వీటిని తొలగించకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా నిర్వహిస్తారంటూ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. బోగస్? ఓట్లతో ఎన్నికలు నిర్వహించడం నిజమైన ఓటర్లను అవమానించడమే అవుతుందన్నారు. ఎంఎన్?ఎస్? పార్టీ బూత్? స్థాయి ఏజెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఓటర్ జాబితాను పరిశీలించి ఫేక్? ఓటర్లను కనిపెట్టాలని పార్టీ కార్యకర్తలను కోరారు.ఇలాగే ఎన్నికలు నిర్వహిస్తే అది ఓటర్లను, దేశాన్ని అవమానించడమే అవుతుంది. ఎన్నికల సంఘాన్ని విమర్శిస్తే అధికార పార్టీలు కలత చెందుతున్నాయి. ఇది వారిని బాధపెడుతోంది.ఎన్నికలు ప్రశాంతంగా జరగాలంటే తొలుత ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయాలని రాజ్ ఠాక్రే డిమాండ్ చేశారు. నకిలీ ఓటర్లను చేర్చడం ద్వారా ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటోందని నేరుగా బీజేపీ పేరు ప్రస్తావించకుండా ఆరోపించారు. ఓటేసినా వేయకపోయినా మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోందని, ఇది ఎటువంటి ప్రజాస్వామ్యమని ఆయన ప్రశ్నించారు. ఆ ఎన్నికల్లో అధికార పార్టీ ఎలా గెలిచిందో అందరికీ తెలుసని చెప్పారు.

### ముంబయిలో భారీ ర్యాలీ

మరోవైపు ఓటర్ జాబితా అక్రమాలపై మహారాష్ట్రలోని అన్ని ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించాయి. సుమారు కోటి నకిలీ ఓట్లను తొలగించాలంటూ నవంబర్? 1న ముంబయిలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించాయి. ఈ మేరకు శివసేన ఉద్ధవ్ వర్గం నేత సంజయ్ రౌత్? ఆదివారం తెలిపారు. ఎన్నికల ఓటర్ జాబితా పారదర్శకంగా ఉండాలని, అధికార పక్షం మినహా ప్రతిపక్ష పార్టీలన్నీ ఇదే డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు. అయినా ఎన్నికల సంఘం ఓటర్ జాబితా ప్రక్షాళనకు సిద్ధంగా లేదని విమర్శించారు. సేన భవన్?లో జరిగిన ప్రతిపక్ష పార్టీల సమావేశంలో కాంగ్రెస్?తో పాటు, ఎన్?సీపీ శరద్ పవార్ వర్గం, శివసేన ఉద్ధవ్ వర్గం, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన పాల్గొన్నాయి. అంతకుముందు మహారాష్ట్రలో గతేడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకొన్నట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పలుమార్లు ఆరోపణలు చేశారు. 2019-24 మధ్య మహారాష్ట్రలో 31 లక్షల మంది ఓటర్లు పెరిగితే, ఆ తర్వాత ఐదు నెలల్లోనే 41 లక్షలమంది పెరిగారని తెలిపారు. ఇటీవల కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ), ఎంఎన్ఎస్ తదితర ప్రతిపక్ష పార్టీల నేతలు రాష్ట్ర ఎన్నికల అధికారులను కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాను సరిదిద్దాలని డిమాండ్ చేశారు.

# నిర్మాణంలో భాగస్వాములు కావాలి

• సీఎం రేవంత్ రెడ్డి

• శిక్షణ పొందిన సర్వేయర్లకు ధ్రువపత్రాలు



**టీ మీడియా, అక్టోబర్ 19 ,హైదరాబాద్ బ్యూరో:** భూమి మీద ఆధిపత్యం కోసం గతంలో యుద్ధాలు జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కన్నతల్లిపై ఉన్న మమకారాన్నే తెలంగాణ ప్రజలు భూమిపై చూపించారని కొనియాడారు. శిక్షణ పొందిన సర్వేయర్లకు శిల్పకళావేదికలో ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మేయర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

### తొలగించి భూభారతి తెచ్చాం

రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సర్వేలో తప్పులు చేస్తే ప్రజలు మీ మీద తిరగబడే అవకాశం ఉందని, గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టం కొంతమంది దొరలకు చుట్టంగా మారిందని ఆరోపంచారు. ధరణి చట్టాన్ని అడ్డుపెట్టుకొని భూమి మీద ఆధిపత్యం చెలాయించాలని చూశారని, తమ గెలుపునకు అనేక కారణాలు ఉండొచ్చని, బీఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణమని అన్నారు. అధికారంలోకి వస్తే ధరణి నుంచి విముక్తి కలిగిస్తామని హామీ ఇచ్చామని, తమ ప్రభుత్వం రాగానే ధరణి చట్టాన్ని తొలగించి భూభారతి తెచ్చామని గుర్తు చేశారు.

### కోర్టుల్లో పోరాడి నియామకపత్రాలు

గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వలేదని, ఇచ్చినా పరీక్షలు పెట్టలేదని విమర్శించారు. ఒకవేళ పరీక్షలు పెట్టినా ప్రశ్నపత్రాలు జిరాక్స్ సెంటర్లలో దొరికేవని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో టీజీపీఎస్సీ పునరావాస కేంద్రంగా ఉండేదని, తమ ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, తాము ఉద్యోగాలు ఇస్తుంటే కోర్టుల్లో కేసులు వేసి ఆపాలని చూశారని తెలిపారు. కోర్టుల్లో పోరాడి అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేశామని వివరించారు.

### తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలి :

త్వరలో గ్రూప్-3, 4 అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా ప్రస్తుతం 5 శాతంగా ఉందని, జీడీపీలో తెలంగాణ వాటా త్వరలోనే 10 శాతానికి చేరాలని అన్నారు. ఉద్యోగులు కష్టపడితేనే ప్రజల సమస్యలు పరిష్కరిస్తేనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని సూచించారు. తమ సైన్యం, ప్రతినిధులు మీరేనని, తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# లొంగు'బాట'లో మావోయిస్టులు

చేరే యువత, మహిళల సంఖ్య బాగా తగ్గిపోయింది. ఇక ఇదే సమయంలో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్లు చేపట్టే భద్రతా బలగాలను కేంద్ర ప్రభుత్వం ఆధునికీకరించింది. ఇందుకోసం కోట్లాది రూపాయలను వెచ్చించింది. మావోయిస్టులతో ఎక్కువగా ప్రభావితమైన జిల్లాలకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.30 కోట్ల సాయాన్ని అందిస్తోంది. మావోయిస్టుల ప్రభావం కలిగిన ఇతర జిల్లాలకు ఏటా రూ.10 కోట్ల నిధులను అందిస్తోంది. వీటితో ఆయా చోట్ల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారు. ప్రజల జీవితాలను మెరుగుపర్చే చర్యలు చేపడుతున్నారు.

### 2014 - 2025 మధ్యకాలంలో..

2014 నుంచి 2025 మధ్యకాలంలో దేశంలో మావోయిస్టు సంబంధిత సంఘటనలు గణనీయంగా తగ్గాయి. ఈ వ్యవధిలో 15 మంది మావోయిస్టు అగ్ర నేతలను భద్రతా దళాలు అంతం చేశాయి.

ఛత్తీస్‌గఢ్ - జార?ండ్ సరిహద్దుల్లోని బుధపహార్‌అడవులు,బిహార్ - జార?ండ్ సరిహద్దుల్లోనిచకర్బంధఅడవులపై మావోయిస్టులకు పట్టు లేకుండా చేయడంలో సక్సెస్ అయ్యారు.2014 నాటికి దేశంలో మావోయిస్టు సంబంధితఘటనలుచోటుచేసుకున్న330 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ఇప్పుడు వాటి సంఖ్య 104 మాత్రమే.

గతంలో మావోయిస్టుల ప్రభావిత ప్రాంతం విస్తీర్ణం 18,000 చదరపు కిలోమీటర్లు. ఇప్పుడది 4,200 చదరపుకిలోమీటర్లే.2004 నుంచి 2014 మధ్యకాలంలో దేశంలో మొత్తం16,463 మావోయిస్టు హింస సంఘటనలు జరగగా, 2014 - 2024 మధ్యకాలంలో ఇలాంటి 7,744 ఘటనలే జరిగాయి. అంటే మావోయిస్టుల హింసాకాండ 53 శాతం తగ్గింది.గత పదేళ్లలో మావోయిస్టుల దాడుల్లో భద్రతా దళాల మరణాలు 73 శాతం తగ్గి 1,851 నుంచి 509కి చేరుకున్నాయి. మావోయిస్టుల దాడుల్లో మరణించిన భద్రతా దళాల సంఖ్య 2022లో 100లోపే ఉంది. ఈ సంఖ్య ఇంత తక్కువగా ఉండటం గత 30 ఏళ్లలో ఇదే తొలిసారి.

మావోయిస్టుల దాడులను తట్టుకొని నిలువగల బలవర్ధక పోలీసు స్టేషన్ల సంఖ్య 2014 నాటికి 66 మాత్రమే. ఇప్పుడు వీటి సంఖ్య 612.గత ఐదేళ్లలో మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో 302 కొత్త భద్రతా శిబిరాలను, 68 నైట్ ల్యాండింగ్ హెలిప్యాడ్‌లను కేంద్ర సర్కారు ఏర్పాటుచేయించింది.

### ఎన్‌కౌంటర్లు,లొంగుబాట్ల పర్వం

2025 సంవత్సరంలో ఇప్పటి వరకు దేశంలో 312 మంది మావోయిస్టులను అంతం చేశారు. వీరిలో మావోయిస్టు ప్రధాన కార్యదర్శి, ఎనిమిది మంది ఇతర పొలిట్‌బ్యూరో/కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారు. 836 మందిని అరెస్టు చేశారు. 1,639 మంది సరెండర్ అయ్యారు.2024లో దేశంలో 290 మంది మావోయిస్టులు హతమయ్యారు. 1,090 మంది అరెస్టయ్యారు. 881 మంది సరెండర్ అయ్యారు.2024 జనవరి నుంచి ఇప్పటి వరకు బీజేపీ పాలిత ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో 477 మంది మావోయిస్టులు హతమయ్యారు. 1,785 మందిని అరెస్టు చేయగా, 2,100 మంది సరెండర్ అయ్యారు.2024 జనవరి నుంచి ఇప్పటి వరకు ఈశాన్య రాష్ట్రాలు, కశ్మీర్, ఇతర ప్రభావిత ప్రాంతాల్లో 13,000 మందికిపైగా మావోయిస్టు ఉద్యమంనుంచిబయటికొచ్చి జనజీవన స్రవంతిలో కలిశారు.2023 సంవత్సరంలో దేశంలో 380 మంది మావోయిస్టులు అంతమయ్యారు. 1,194 మందిని అరెస్టు చేశారు. 1,045 మంది లొంగిపోయారు.

### లొంగుబాటుకు ప్రధాన కారణాలు

కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు తీవ్రవాదంపై కఠినమైన వైఖరిని అవలంభిస్తోంది. మావోయిస్టుల ఏరివేత కోసం భద్రతా కార్యకలాపాలను ముమ్మరం చేయడంపై ప్రత్యేక ఫోకస్ పెడుతోంది. దీనిపై భారీగానిధులనువెచ్చిస్తోంది.మావోయిస్టుల పలువురు అగ్ర నేతలు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఇంకొందరు సరెండర్ అయ్యారు. మరికొందరు వయసు కారణంగా ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ఈనేపథ్యంలో మావోయిస్టు ఉద్యమం నాయకత్వ లేమిని ఎదుర్కొంటోంది. నాయకత్వం కోసం నేతల నడుమ అంతర్గత కలహాలు, వర్గ విభేదాలు జరుగుతున్నాయి.లొంగిపోయే మావోయిస్టుల కోసం పునరావాస పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. వీటిని అందిపుచ్చుకోవడానికి మావోయిస్టులు ఆసక్తి చూపుతున్నారు.సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), కోబ్రా బెటాలియన్లు, రాష్ట్ర పోలీసులు నిరంతరం నిర్వహిస్తున్న ఆపరేషన్లు మావోయిస్టులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.మావోయిస్టులకు ఆయుధాలు, మందుగుండు సామగ్రి, ఆహార సామగ్రి, నిధులు, ఇతర వనరులు అందే సప్లై చైన్లను భద్రతా బలగాలు, పోలీసులు కట్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల ప్రజల మద్దతును మావోయిస్టు ఉద్యమం కోల్పోతోంది. ఆయా చోట్ల డెవలప్‌మెంట్ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున నిర్వహిస్తోంది.. **చొరవ :** గిరిజన యువత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ఈ రాష్ట్రం అమలు చేసింది.స్థానిక పోలీసులకు అధునాతన ఆయుధ వ్యవస్థలను అందించింది.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజల నమ్మకాన్ని పొందేందుకు కమ్యూనిటీ పోలీసింగ్‌ను పెంచారు. **మహారాష్ట్ర :** మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఆయా ప్రాంతాల్లో సామాజిక అభివృద్ధికి పలు కార్యక్రమాలను అమలు చేశారు.

చొరవ : గడ్చిరోలి అడవుల్లో డ్రోన్లతో నిఘా వ్యవహారాలను చేపట్టింది. మావోయిస్టుల కదలికలను నిర్దిష్టంగా గుర్తించేందుకు శాటిలైట్ ఫొటోలను వాడుకుంటోంది.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో విద్య, ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తోంది. ఈ ఏరియాల్లోని యువతకు వివిధ స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ అందిస్తోంది. లొంగిపోయే మావోయిస్టులకు ఆర్థిక ప్రోత్సాహకాలు ఇస్తున్నారు. ఒడిశా :రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును వేగవంతం చేశారు. అర్హులు అందరికీ వీటి ఫలాలు దక్కేలా చూస్తున్నారు. చొరవలు :మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో మొబైల్ కనెక్టివిటీని పెంచారు. ప్రజలకు బ్యాంకింగ్ యాక్సెస్‌ను విస్తరించారు. చొరవ :మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న పోలీస్ స్టేషన్లను బలోపేతం చేశారు.ఆయా ఏరియాల్లోని మారుమూల పల్లెల్లో విద్యుద్దీకరణ ఏర్పాట్లుచేశారు. నీటిసరఫరా పథకాలను నిర్మించారు.లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసాన్ని కల్పించారు.

## దీపావళి శుభాకాంక్షలు

### మాజీ ఎంపీ నామ



**టి మీడియా,అక్టోబర్ 19,ఖమ్మం:** రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకోవడం మన సంప్రదాయమన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా అందరినీ ఏకం చేసే పండుగ దీపావళి అని పేర్కొన్నారు. ప్రతి ఇంటా ఈ దీపావళి ఆనంద దీపావళి కావాలని అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని నామ ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు నామ సూచించారు. ఈ దీపావళి ప్రజలందరికీ సర్వ శుభాలు, శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని నామ ఆ భగవంతుని ప్రార్థించారు.

## కూటమిలో చీలికలు...?

గెలుచుకుంది. ఇంత కీలకమైన ఆర్‌జేడీ అభ్యర్థుల జాబితాను రిలీజ్ చేయకుండా, నేరుగా వారితో నామినేషన్లు వేయించింది. కూటమిలోని పార్టీల నడుమ లోపించిన సమన్వయానికి ఈ అంశం నిలువెత్తు నిదర్శనం. బిహార్‌లోని మొత్తం 243 సీట్లలో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. రెండో విడత పోలింగ్ జరగనున్న మిగతా స్థానాల్లోనూ వీలైనన్ని ఎక్కువ చోట్ల అభ్యర్థులను ఆర్‌జేడీ బరిలోకి దింపనుంది. రాష్ట్రంలోని దాదాపు 130 సీట్లలో అభ్యర్థులకు ఆర్‌జేడీ ఇప్పటికే సింబల్స్‌ను పంపిణీ చేసినట్లు తెలుస్తోంది.

### 2029 ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రిపరేషన్ ?

ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మధ్య గ్యాప్ పెరిగినందు వల్లే ఇలాంటి పరిణామాలు జరుగుతున్నాయని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఇటీవలే కోర్టుకు హాజరయ్యేందుకు లాలూ ప్రసాద్, తేజస్వి యాదవ్ దిల్లీకి వెళ్లారు. ఈసందర్భంగా వారిద్దరు రాహుల్ గాంధీని కలవాలని భావించగా, కలవలేకపోయారని చర్చ జరుగుతోంది.దీనిపై చర్చ జరగకపోవడంతో సింబల్స్ పంపిణీ విషయంలో ఆర్‌జేడీ తన ఇష్టం ప్రకారం ప్రొసీడ్ అవుతోందని అంటున్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఇప్పటికీ బలహీనంగానే ఉందని, బిహార్‌లో నిజమైన బలం తమ పార్టీకే ఉందని ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ విశ్వసిస్తున్నారు. కాంగ్రెస్‌కు మరీ ఎక్కువగా సీట్లు కేటాయించడం సరికాదని ఆయన వాదిస్తున్నారు. కానీ కాంగ్రెస్ వాదన మరోలా ఉంది. రాహుల్ గాంధీ యాత్ర వల్ల బిహార్‌లో తాము బలోపేతం అయ్యామని హస్తం పార్టీ అంటోంది. తద్వారా 2029 లోక్‌సభ ఎన్నికల కోసం ఇప్పటినుంచే గ్రౌండ్‌ను కాంగ్రెస్ ప్రిపేర్ చేసుకుంటోందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.ఆర్‌జేడీ 130 : కాంగ్రెస్ 70 : వీఐపీ 35 : వామపక్షాలు 35నామినేషన్ల ప్రక్రియ చివరి రోజుకు ఒక రోజు ముందు కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. తొలి విడత, రెండో విడత ఎన్నికల్లో పోటీ చేసే 49 మంది అభ్యర్థుల పేర్లు ఇందులో ఉన్నాయి. నామినేషన్లు దాఖలు చేసిన 20 మంది అభ్యర్థుల పేర్లతో ఒక జాబితాను సీపీఐ (ఎంఎల్) విడుదల చేసింది. ముఖేష్ సాహ్నికి చెందిన వీఐపీ పార్టీ ఆరుగురు అభ్యర్థులను నిలబెట్టింది. మొత్తంగా చూస్తే.. రాష్ట్రంలోని 243 అసెంబ్లీ సీట్లకుగానూ 130 నుంచి 135 చోట్ల ఆర్‌జేడీ, కాంగ్రెస్ 70 సీట్లలో, వీఐపీ 35 సీట్లలో, వామపక్షాలు 35 చోట్ల పోటీ చేయాలని భావిస్తున్నాయి.